న్యాల్‌కల్‌లో నేడు పశువుల జాతర

న్యాల్‌కల్, ఫిబ్రవరి 17: న్యాల్‌కల్ గ్రామ శివారులోని పీర్‌గైబ్ సాహెబ్ దర్గా ఉర్సులో భాగంగా ఆదివారం ప్రత్యేక పశువుల జాతర (ఎడ్ల అంగడి) నిర్వహించనున్నారు. పశువుల జాతరను తిలకించేందుకు, పశువులను కొనుగోలు చేసేందుకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి జనం భారీగా తరలిరానున్నారు. దూరప్రాంతాలకు చెందిన పశువుల యజమానులు, వ్యాపారులు ప్రత్యేక వాహనాల్లో పశువులను తీసుకొస్తారు. రోజురోజులుకూ అంతరించిపోతున్న పశువులను చూసేందుకు సైతం చిన్నారులు నుంచి పెద్దల వరకు భారీ గా తరలిరానున్నారు. రైతులు, యజమాను లు తమ పశువులకు అందంగా అలంకరించుకుని తీసుకొస్తారు. గ్రామానికి చెందిన ప్రముఖ శిల్ప,చిత్రకారు డు హోతిబస్వరాజ్ తన తల్లిదండ్రులు దివంగత అడివప్ప, గిరిజమ్మల జ్ఞాపకార్థం ఉత్తమ పశుపోషణ రైతులకు బహుమతులను ప్రదా నం చేయనున్నారు. శనివారం వివిధ ప్రాం తాలతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ దవాఖాన పరిశీలన

అందోల్, ఫిబ్రవరి 17: జోగిపేట ప్రభుత్వ దవాఖానను శుక్రవారం కాయకల్ప బృందం తనిఖీ చేసిందని డీసీహెచ్ డాక్టర్ సంగారెడ్డి తెలిపారు. దవాఖానలోని అన్ని విభాగాలను పరిశీలించి అందుతున్న వైద్యసేవలు, వసతులు, భోజనం ఇతరత్రా వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు.

అనంతరం దవాఖానలో పనిచేసే డాక్టర్లు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారన్నారు. కార్యక్రమంలో సూపరిండెంటెండ్ రమేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకు తోట దగ్ధం

ఝరాసంగం, ఫిబ్రవరి 17 : చెరుకు తోటపై కరెంటు తీగలు పడి పంట దగ్ధమైన ఘటన మండల పరిధిలోని ఎల్గోయి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం...ఎల్గోయి గ్రామానికి చెందిన రైతు జోగు అంజప్ప నాలుగు ఎకరాల్లో చెరుకు పంటను సాగు చేశాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో పొలంపై ఉన్న కరెంటు తీగలు షార్ట్ సర్క్యూట్ కావడంతో తీగలు తెగి పొలంలో పడ్డాయి. దీంతో రెండు ఎకరాల మేర చెరుకు తోటతోపాటు డ్రిప్పు పైపులు కాలి బూడిదయ్యాయి. సుమారుగా రెండు లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యకర్తం చేశాడు.

అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ వారు రాలేదన్నారు. పొలాల చుట్టూ ఉన్న రైతులు మంటలను ఆర్పేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. నష్టపోయిన చెరుకు రైతును ఆదుకోవాలని రైతులు గుండప్ప, శంకర్, సంతోశ్, నరసింహులు, ఈశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాలిపోయిన చెరుకు పంట

సమాజ నిర్మాణంలో బాలికలు ముందుండాలి

సదాశివపేట, ఫిబ్రవరి 17: సమాజ నిర్మాణంలో బాలికలు ముందుండాలని ఎంఈవో అంజయ్య అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినులకు సూచించారు.

అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్సీవో ప్రభాకర్, బీసీ సంక్షేమాధికారి జగదీశ్వర్, జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ రూప, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎంఈవో అంజయ్యను సన్మానిస్తున్న జ్యోతిబాపూలే అధ్యాపక బృందం

ఉపాధిహామీ పనులు షురూ

గుమ్మడిదల, ఫిబ్రవరి 17: మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.2.50కోట్లతో చేపట్టనున్న పనులకు ఎంపీపీ, జడ్పీటీసీ భూమిపూజ చేసి ప్రారంభించారు. శనివారం గుమ్మడిదల మండల కేంద్రంతోపాటు కొత్తపల్లి, నల్లపల్లి, కానుకుంట, బొంతపల్లి, అన్నారం, దోమడుగు, వీరన్నగూడెం, వీరారెడ్డిపల్లి, నాగిరెడ్డిగూడెం, అనంతారం, మంబాపూర్ గ్రామాల్లో ఉపాధిహామీ కింద సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ భూమి పూజ చేసి పనులను నాణ్యతగా చేపట్టాని కోరారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


నల్లపల్లిలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సద్ది ప్రవీణారెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

రాయికోడ్, ఫిబ్రవరి 17: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో షరీఫ్ అన్నారు. శనివారం రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో 3.16 లక్షల మొక్కలు నాటేందుకు సరిపడా నర్సరీలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మండల ఉపాధిహామీ అధికారులు రమేశ్, విష్ణుసాగర్, టీఏలు వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడవాలి

న్యాల్‌కల్, ఫిబ్రవరి 17: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి, భక్తిమార్గంలో నడవాలని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర మహాస్వామి జీ అన్నారు. శనివారం సిద్ధి వినాయక, చంద్రమౌళీశ్వర స్వామివారి సంస్థాన పూజలు చేశారు. ఆలయ సమీపంలోని యాగశాలలో భక్తులకు ఫలమంత్రాక్షత, తీర్థప్రసాదం వితరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రేజింతల్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


సిద్ధి వినాయక స్వామికి హారతి చేస్తున్న జగద్గురు శంకర విజయేంద్ర మహాస్వామి

అందోల్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

నారాయణఖేడ్ : ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బొల్లారం : సొసైటీలోని అనాథ చిన్నారులకు అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మఠం భిక్షపతి

బంగారు తెలంగాణ రూపకర్త కేసీఆర్

రామచంద్రాపురం : ఆర్సీపురంలో కేక్‌ను కట్‌చేసి తినిపించుకుంటున్న కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూఆదర్శ్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- జిల్లాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్న నాయకులు
- దవాఖానల్లో పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు, సాధించిన తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపిన పరిపాలనా దక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. తెలంగాణ హక్కులకోసం తెగించి కోట్లాడే పోరాట యోధుడు కేసీఆర్ పది కాలాల పాటు సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజలకు సేవ చేయాలని భగవంతున్ని వేడుకున్నారు. మండలల్లోని దవాఖానల్లో పండ్లు పంపిణీ చేశారు. అందోల్, నారాయణఖేడ్‌లలోని మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులతో కలిసి కక్ కట్ చేసి సంబురాలు చేశారు.

- సంగారెడ్డి, న్యూస్ నెట్‌వర్క్, ఫిబ్రవరి17

పటాన్‌చెరు : కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గుమ్మడిదల : తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జిన్నారం: మాదారం గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్

సంగారెడ్డి : కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట : బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వట్‌పల్లి : పోతులబోగుడలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటుతున్న మాజీఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు

అర్ధరాత్రి తనిఖీలు

కంది, ఫిబ్రవరి 17: అక్రమ ఇసుక, మట్టి దందాపై రెవెన్యూ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు చేపట్టారు. కంది మండల పరిధిలోని భ్యాతోల్, ఎర్దనూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ఫిల్టర్లను ఇటీవల అధికారులు కూల్చివేశారు. అయితే కూల్చివేసిన ఇసుక ఫిల్టర్లను తహసీల్దార్ విజయలక్ష్మి పోలీస్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. మళ్లీ ఇసుక ఫిల్టర్లు నిర్వహిస్తున్నారేమోనని అర్ధరాత్రి తనిఖీలు చేపట్టామని, తనిఖీలో అలాంటి ఆనవాళ్లు కనిపించలేదని తహసీల్దార్ తెలిపారు. తనిఖీల్లో సంగారెడ్డి రూరల్ ఎస్ఐ వినయ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మేడారం జాతరపై చర్చ

కోహీర్, ఫిబ్రవరి17: మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాలో శనివారం జిల్లా పరిషత్ నమూనా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం సమ్మక్క, సారక్క జాతరను పురస్కరించుకొని భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై జడ్పీ నమూనా సమావేశంలో చర్చించారు. విద్యార్థులు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎంపీ, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీల పాత్రలను పోషించారు. మేడారం జాతరలో పరిసరాల శుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూరల్ సీఐగా నవీన్‌కుమార్ బాధ్యతలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 17: జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నవీన్‌కుమార్ నియమితులయ్యారు. శనివారం మండలంలోని హద్నూర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన నోముల వెంకటేశ్ బదిలీకావడంతో నవీన్‌కుమార్ బదిలీపై ఇక్కడి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సీఐని హద్నూర్ ఎస్ఐ రామానాయుడు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజల రక్షణ కోసం నిరంతరం పని చేస్తామన్నారు.

జోగిపేట అభివృద్ధికి కృషి

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- జోగిపేటలో వ్యాపారులు, కులసంఘాలతో సమావేశం

అందోల్, ఫిబ్రవరి 17 : జోగిపేట అభివృద్ధికి కృషి చేస్తానని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జోగిపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పట్టణాభివృద్ధిపై వ్యాపారులు, కులసంఘాలతో మంత్రి సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు తీసుకున్నారు.

అంతకుముందు మహిళా పాలిటెక్నిక్ కళాశాలను తనిఖీచేసి విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఐబీ అతిథి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త భవనం నిర్మాణంపై అధికారులతో చర్చించారు. చెరువుకట్ట సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జోగిపేట ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డీటీ మధుకర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, శివశంకర్, సత్యనారాయణ, రంగ సురేశ్, నాగరాజు, దుర్గేశ్, చందర్‌నాయక్, రేఖాప్రవీణ్, హరికృష్ణగౌడ్, కోఆప్షన్ సభ్యుడు శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, ప్రదీప్‌గౌడ్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు విశ్వనాథం, చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

అభివృద్ధికి సహకరించండి

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 17: సమాజాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు తోడ్పాటునందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సీఎస్ఆర్ నిధుల సేకరణపై అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సీఎస్ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకా ఇవ్వాల్సిన బకాయిలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జీఎం, అనుబంధ శాఖల అధికారులు, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మునిపల్లి, ఫిబ్రవరి 17: సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని, సీఎంఆర్ఎఫ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మునిపల్లి గ్రామానికి చెందిన సందీప్‌కు శనివారం సంగారెడ్డిలో మంత్రి రూ. 75 వేల ఎల్‌వోసీని అందజేశారు. కార్యక్రమంలో రాజుపటేల్, నరేందర్ గౌడ్, పరమేశ్వర్, వీరు యాదవ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు చేపట్టాలి

కంది, ఫిబ్రవరి 17: గ్రామాల్లో ఉపాధిహామీ పనులు వందశాతం చేపట్టాలని డీఆర్డీవో జ్యోతి అధికారులను ఆదేశించారు. శనివారం కంది ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధిహామీ పనులు నత్తనడకన సాగడంపై అసహనం వ్యక్తం చేశారు. అందరికీ ఉపాధి కల్పించే ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని సూచించారు. 11పంచాయతీల్లో మాత్రమే పనులు కొనసాగుతున్నాయని, మిగిలిన పంచాయతీల్లో జరగాలన్నారు. కందిలో నిర్వహిస్తున ఈ నర్సరీని తనిఖీ చేశారు. మొక్కలన్నీ ఎండుమొఖం పట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీని సక్రమంగా నిర్వహించి పచ్చదనం పెంచాలన్నారు. డీఆర్డీవోను ఎంపీడీవో శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

హత్నూర, ఫిబ్రవరి 17: మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఎంపీపీ నర్సింహులు తెలిపారు. శనివారం దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 38 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.2కోట్లు, 26 గ్రామ పంచాయతీల్లో ఒక్కో అంగన్‌వాడీ భవనానికి రూ. 8లక్షల చొప్పున మొత్తం రూ.కోటి 76లక్షలు, 26 గ్రామ పంచాయతీల్లో ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.3లక్షల 50వేల చొప్పున మొత్తం రూ.77లక్షల మంజూరైనట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, రాంచంద్రారెడ్డి, నవీన్‌గౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

హత్నూర, ఫిబ్రవరి 17: దళితుడిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర మాదిగ తెలిపారు. మండలంలోని దౌల్తాబాద్‌లో జరిగిన జాతరలో పాల్గొన్న మంగాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల మల్లేశ్‌పై కొందరు వ్యక్తులు అకారణంగా దుర్భాషలాడి దాడిచేసినట్లు ఆరోపించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హత్నూర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళితల సంఘాల నాయకులు రాజు, ప్రసాద్, శాంతకుమార్, ఆనంద్, సాయిలు, రాజీవ్, నవీన్‌కుమార్, కృష్ణ, సత్యం, మొగులయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

జిన్నారం, ఫిబ్రవరి 17: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములను తహసీల్దార్ భిక్షపతి శనివారం పరిశీలించారు. బొల్లారం మున్సిపాలిటీ, కాజిపల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను ఆర్ఐ జయప్రకాశ్ నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను రక్షించాలన్నారు.

ప్రభుత్వ భూము ల ఆక్రమణ, కబ్జాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కాజిపల్లి శివారులోని 181 ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలనూ పరిశీలించారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా పద్మజ

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 17: సంగారెడ్డి జిల్లా నూతన రెవెన్యూ అధికారిగా పద్మజ బాధ్యతలు చేపట్టారు. శనివారం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజనల్ ఆఫీస్ : సంగారెడ్డి
వేలం అమ్మకం ప్రకటన (బంగారం)
దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల 28-02-2024న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు 28-02-2024న సా॥ 4.00 గం.కు లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి పరిక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా సంబంధిత శాఖల వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

క్ర.సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
1	73195318096	మహమ్మద్ అస్గర్ బాషా, తండ్రి నిజాముద్దీన్, ఇం.నెం. 24-86 కాకతీయ నగర్, అశోక్ నగర్, RC పురం, పిన్-502032.	4.33	అశోక్ నగర్ (8115) M.No.9440903959
2	73196745811	దూదేకుల రసూల్ బీ, భర్త మెయినోద్దీన్, ఇం.నెం. 1-63, కర్పల్, రాయికోడ్ (మం), సంగారెడ్డి (జి.), పిన్-502257.	14.7	సింగం (8113) M.No.9490157371
3	73211167038	తలారి నర్సిములు, తండ్రి వీరయ్య, ఇం.నెం.2-47, లింగంపల్లి, కోర్పోల్, సంగారెడ్డి (జి.), పిన్-502273.	29.7	చౌట్కూర్ (8138) M.No.9490157387
4	73217419638	మహమ్మద్, తండ్రి ఇస్మాయిల్, ఇం.నెం.3-92, వెంకటాపూర్, సదాశివపేట్ (మం), సంగారెడ్డి (జి.), పిన్-502291.	22.83	MA సదాశివపేట్ (8201) M.No.8331010466

తేది: 17.02.2024 సం/- రీజినల్ మేనేజర్, APGVB, సంగారెడ్డి రీజియన్.